Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును

బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 201

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 19 డిసెంబరు 2023


## ఆర్యవైశ్య మహాసభ పూర్వ వైభవం కోసం ఐక్యత గా కలిసి నడుద్దాం..

### మహాసభ అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ











**విజయవాడ,కలంకౌంటర్ :** సమాజ హితం కోసం సేవా కార్యక్రమాలు,దేవాలయాలు అభివృద్ధి లో తమ వొంతు సేవ చేస్తూ, ధర్మ బద్దంగా వ్యాపారాలు నిర్వహిస్తూ, దేశభక్తులుగా,వ్యవస్థల పట్ల గౌర వం గా ఉంటూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు వున్న ఆర్యవైశ్యులంతా ఐక్యతగా ఉండి ఆర్యవైశ్య మహాసభ పూర్వ వైభవం కోసం కృషి చేద్దామని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. సోమవారం కలం కౌంటర్ ప్రత్యేక ప్రతినిధి తో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నిద్రవస్థలో వున్న మహాసభ ను గాడి లో పెట్టేందుకు జిల్లా పర్యటన లు, జిల్లా కమిటీలు నియామకం చేసి గ్రామ స్థాయి నుంచి బలోపేతం కోసం కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మొదటిగా హైదరాబాద్ వైశ్య భవన్ ను మరమ్మత్తులు చేయించి ఉపయోగం లోకి తెచ్చే ప్రయత్నం ప్రారంభిస్తానని స్పష్టం చేశారు. ఈ భవనం లో ఆంధ్రప్రదేశ్ కు 60 శాతం, తెలంగాణ కు 40 శాతం వాటా ఉందని,దీనికి సంబంధించి ఈ నెల 20 న హైదరాబాద్ వైశ్య భవన్ లో సమావేశం ఏర్పాటు చేసినట్లు, ఇప్పటికే ఈ భవన మరమ్మత్తులు కు మాజీ రాజ్యసభ సభ్యులు కోటి రూపాయలు విరాళం ప్రకటించారని గుర్తు చేశారు. కార్యాచరణ తయారు చేసి అందరి అభిప్రాయాలు మేరకు అందరి సహకారం తీసుకుని ముందుకు వెళతామన్నారు.రాష్ట్రంలో ఆర్యవైశ్యులు అభ్యున్నతి కోసం ఎం ఎల్ ఏ లు కొలగట్ల వీర భద్ర స్వామి, వెలంపల్లి శ్రీనివాసరావు, అన్నా రాంబాబు,మాజీ మంత్రి శిద్దా రాఘవరావు లను మర్యాద పూర్వకంగా కలిసి మహాసభ ద్వారా ఆర్యవైశ్యులకు అందించే సేవల్లో మీ సహకారం కావాలని విజ్ఞప్తి చేయగా సాను కూలంగా స్పందించారని తెలిపారు. విబేధాలు విడ నాడి ఆర్యవైశ్యులు అంతా ఒక కుటుంబంగా ఉండాలని, పార్టీలకతీతంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహణకు కలిసి నడుద్దామని స్పష్టం చేశారు.

షష్ఠిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు

శ్రీ & శ్రీమతి పల్లపోతు శ్రీరంగనాయకులు - శైలజ దంపతులు
మచిలీపట్నం
శ్రీ పల్లపోతు శ్రీరంగనాయకులు - శైలజ దంపతులు
షష్ఠిపూర్తి వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు
మరియు శ్రీ పల్లపోతు శ్రీరంగనాయకులు గారికి జన్మదిన శుభాకాంక్షలు
Shri vani Sweets
Machilipatnam
శ్రీ వాణి స్వీట్స్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.

షష్ఠిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు

శ్రీ & శ్రీమతి పల్లపోతు శ్రీరంగనాయకులు - శైలజ దంపతులు
మచిలీపట్నం
శ్రీ పల్లపోతు శ్రీరంగనాయకులు - శైలజ దంపతులు
షష్ఠిపూర్తి వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు
మరియు శ్రీ పల్లపోతు శ్రీరంగనాయకులు గారికి జన్మదిన శుభాకాంక్షలు
కుమార్తెలు - అల్లుళ్ళు, మనుమళ్ళు - మనుమరాలు
పెండేల వెంకట శివరామ కృష్ణ
" " శ్రీమతి సురేఖ నాగలక్ష్మి
చి॥ భువన్ శంకర్ బాలాజీ, చి॥ ప్రేమ్ సాయి
దింటకుర్తి లక్ష్మీ శ్రీనివాసబాబు
" " శ్రీమతి సుష్మ
చి॥ భవిత్, చి॥ హితిక్ష

# ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు

● ప్రతీ ఇంటా ఆ రెండు యాప్‌లు ఉండాలి ● దేశంలో ఎక్కడా లేని విధంగా పేదవాడికి ఖరీదైన వైద్యం ● ఆరోగ్య ఆసరా కింద 25,27,870 మందికి రూ.1,310 కోట్లు ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**గుంటూరు,కలంకౌంటర్ :** పేదవాడికి ఆరోగ్యశ్రీని మరింత చేరువ చేసే ఉద్దేశంతోనే అవగాహన కార్యక్రమం ప్రారంభిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రాంభించారు. పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ ఓ వరమని, అందుకే దాని పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదవాడికి ఖరీదైన వైద్యం అందిస్తున్నాం. వైద్యం కోసం ఖర్చు రూ.1000 దాటితే ఆరోగ్యశ్రీ కిందకు వస్తుంది. ఇక నుంచి ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతున్నాం. ఆరోగ్యశ్రీ చికిత్సల సంఖ్యను పెంచాం. రాష్ట్రవ్యాప్తంగా 2 వేల 513 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నాం. ఏ పేదవాడు వైద్యం కోసం అప్పులు కాకూడదని అడుగులు వేస్తున్నామన్నారు. ఏపీలో కొత్త ఫీచర్లతో ఆరోగ్యశ్రీ స్మార్ట్‌కార్డుల పంపిణీ జరుగుతుంది. క్యూఆర్ కోడ్‌తో కార్డులో లబ్ధిదారుని ఫొటో, ఆరోగ్య వివరాలు ఉంటాయి. ఆరోగ్యశ్రీ మార్పులు విప్లవాత్మకమైన మార్పులు. ఆరోగ్యశ్రీ సేవల్ని ప్రతీ ఒక్కరికీ విస్తరించాలన్నదే లక్ష్యం. రాష్ట్రంలోని 1.4 కోట్ల మందిని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చాం. రాష్ట్రంలో కొత్తగా మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నాం. పార్లమెంట్ స్థానానికి ఒక మెడికల్ కాలేజీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేదవాడికి ఆరోగ్యశ్రీని మరింత చేరువ చేయడమే లక్ష్యం. పేదలకు ఆరోగ్యశ్రీ ఒక వరమన్నారు.



**ప్రతీ ఇంట తప్పనిసరి :** ప్రతీ ఇంట్లో దిశ, ఆరోగ్యశ్రీ యాప్‌లు ఉండాలి. ఆరోగ్యశ్రీ కొత్త కార్డుల్లో పేషెంట్‌కు సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయి. క్యూఆర్ కోడ్ ద్వారా పేషెంట్ వివరాలు అన్నీ డాక్టర్లకు తెలుస్తాయి. ఆరోగ్య శ్రీ సేవల గురించి తెలియని వ్యక్తి ఎవ్వరూ ఉండకూడదు. ఇప్పటికే డోర్ డెలివరీకి సంబంధించి ట్రయల్ రన్ స్టార్ట్ చేశాం. ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స పొందిన వారికి మందులు ఉచితంగా డోర్ డెలివరీ చేస్తాం. రాష్ట్రంలో ఎలాంటి పరిమితులు లేకుండా ఆరోగ్య శ్రీ సేవలు అందిస్తున్నాం. కాన్సర్‌లాంటి వ్యాధులకు సైతం ఆరోగ్య శ్రీ వర్తింపజేశామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 104,108 వాహనాలు కూడా సరిగ్గా వచ్చేవి కావు. ఇవాళ ఏకంగా 104 ,108 కింద 2,200 వాహనాలు తిరుగుతున్నాయి. గతంలో మండలానికి ఒక 104,108 కూడా లేని పరిస్థితి ఉండేది. గత ప్రభుత్వ హయాంలో సరిగ్గా డాక్టర్లు కూడా లేని పరిస్థితి. ఇవాళ అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం. ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ. 4వేల 100 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఏటా రూ.1000 కోట్లు కూడా ఖర్చు చేసేది కాదు. అలాగే ఇప్పుడు ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచాం. గత ప్రభుత్వం రూ.5 లక్షలు కూడా ఇచ్చేది కాదు. జాతీయ స్థాయిలో స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత 61శాతం ఉంటే.. రాష్ట్రంలో 3.3శాతం మాత్రమే స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత ఉంది. వీటినికూడా ఖాళీలు లేకుండా చూసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని సీఎం జగన్ చెప్పారు.

**మార్పులు తీసుకు వస్తూ ముందడుగు :** ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘటనగా నిలిచిపోతుంది. ఎప్పుడూ కూడా లేని విధంగా మార్పులు తీసుకు వస్తూ ముందడుగు వేస్తున్నాం. ఆరోగ్య శ్రీని వినియోగించుకోవడంపై ప్రతీ సందేహాన్ని తీరుస్తూ ఆరోగ్య శ్రీకార్డులు ఇస్తూ ఈ కార్యక్రమం కొనసాగుతుంది. సంవత్సరానికి రూ.5 లక్షల ఆదాయం వస్తున్న కుటుంబాలను కూడా ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకు వచ్చాం. 1059 చికిత్సలకు మాత్రమే గతంలో ఆరోగ్య శ్రీ వర్తించేంది. ఇప్పుడు ఆ సంఖ్యను 3,257 చికిత్సలకు పెంచాం. పేదవాళ్లు అప్పులు పాలు కాకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. హైదరాబాద్‌లో 85, బెంగుళూరులో 35, చెన్నైలో 16 ఆస్పత్రుల్లో 716 ప్రొసీజర్లకు ఆరోగ్య శ్రీని వర్తింపు చేశాం. చికిత్సల సంఖ్యను పెంచడం, ఆరోగ్య శ్రీ సేవలను ఏడాదికి రూ.5 లక్షల ఆదాయం వరకూ ఉన్నవారికి వర్తింపు చేయడం, అలాగే రూ.25 లక్షల వరకూ ఆరోగ్యశ్రీని వర్తింపు చేయడం ఇవన్నీ కీలక మార్పులు. చికిత్స తీసుకున్న తర్వాత విశ్రాంతి తీసుకునేవారికి నెలకు రూ.5వేల చొప్పున ఆరోగ్య ఆసరా ఇచ్చాం. ఆరోగ్య ఆసరా కింద 25,27,870 మందికి రూ.1,310 కోట్లు చెల్లించామని చెప్పారు. ఆరోగ్య శ్రీ కింద ఈ ప్రభుత్వంలో 53,02,816 మంది చికిత్స తీసుకున్నారు. పెద్ద ఖర్చుతో కూడిన ప్రొసీజర్లను ఉచితంగా చికిత్సలు అందించాం. క్యాన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులకు ఎలాంటి పరిమితులు లేకుండా ఈ నాలుగున్నరేళ్ల కాలంలో రూ.1,897 కోట్లు ఖర్చు చేశాం. ఎప్పుడూ చూడని విధంగా 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించాం. జాతీయస్థాయిలో నర్సుల కొరత 27 శాతం అయితే, మన రాష్ట్రంలో సున్నా. జాతీయ స్థాయిలో ల్యాబ్ టెక్నీషియన్ల కొరత 33 శాతం అయితే మన రాష్ట్రంలో వీరి కొరత సున్నా స్థాయికి తీసుకు వచ్చాం. నూటికి నూరుశాతం భర్తీచేశాం. గతంలో ప్రభుత్వాసుపత్రుల్లోకి వెళ్తే మందులు లేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారాయన. అలాంటి పరిస్థితులను మారుస్తూ ప్రభుత్వం పంపిణీ చేసే ప్రతి మందుకూడా డబ్ల్యూహెచ్‌ఓ, జీఎంపీ ప్రమాణాలు మాత్రమే ఉండేట్టుగా అడుగులు వేశామన్నారు. ప్రజలకు 562 రకాల మందులు అందుబాటులోకి తీసుకు వచ్చాం. ప్రివెంటివ్ కేర్‌ను విప్లవాత్మకంగా తీసుకురావడం జరిగింది. ప్రివెంటివ్ కేర్‌లో భాగంగా 10,032 విలేజ్ క్లినిక్స్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, 24 గంటల సేవలు ఇందులో అందుబాటులో ఉంటాయన్నారు. ఎప్పుడూ జరగని విధంగా అడుగులు పడ్డాయని, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను కూడా తీసుకు రావడం జరిగిందని వెల్లడించారు.

## అవనిగడ్డలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు బుద్ధప్రసాద్ మద్దతు



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హక్కుల సాధనకు అహింసా పోరాటం చేస్తున్న చరిత్ర సృష్టించారని మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. అవనిగడ్డలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు బుద్ధప్రసాద్ మద్దతు తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచిన జగన్ నియంతలను ఆదర్శంగా తీసుకొని పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రజా అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా నిరంకుశ పాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఒకవైపు అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వం అధికారులను పెట్టి తాళాలు పగలకొట్టించటం పద్ధతి కాదని మండిపడ్డారు. ఈ పోరాటంలో అంగన్వాడీ కార్యకర్తలు ఖచ్చితంగా విజయం సాధిస్తారని అన్నారు. ఈ మూడు నెలల్లో జగన్ స్పందించకపోతే టీడీపీ, జనసేన ప్రభుత్వం రాగానే పరిష్కారం చేస్తామన్నారు.

## అంగన్వాడీల ఉద్యమానికి జనసేన పూర్తి మద్దతు



**గుంటూరు,కలంకౌంటర్ :** పాదయాత్రలో తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడిగిన అంగన్వాడీ మహిళలపై వైసీపీ మంత్రులు చేస్తున్న అసభ్యకరమైన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని నగర జనసేన పార్టీ అధ్యక్షులు నేరేళ్ళ సురేష్ అన్నారు. అంగన్వాడీ టీచర్స్ , వర్కర్స్ నిరసన దీక్షలు ఏడవ రోజుకి చేరుకున్న నేపథ్యంలో దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నెరవేర్చమంటే ముఖ్యమంత్రికి ఎక్కడ లేని కోపం వస్తుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు రంగులు వేయటం మినహా వైసీపీ ప్రభుత్వం ఇప్పటివరకు చేసిందేమి లేదన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు నెరవేరేవరకు ఉద్యమానికి జనసేన అండగా నిలుస్తుందని నేరేళ్ళ సురేష్ అన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజిని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలకొడితే మేము తాడేపల్లి ప్యాలెస్ గేట్లు బద్దలు పగలకొడతామన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో చాలీ చాలని జీతంతో ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. దీక్ష అనంతరం అంగన్వాడీ టీచర్స్ , వర్కర్లకు నేరేళ్ళ సురేష్ అల్పాహారాన్ని అందచేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ సంఘ నేతలు రాధా , వెంకాయమ్మ , వీరమహిళలు అనసూయ , హరి సుందరి , సాంబ్రాజ్యం , జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ,రాష్ట్ర రెల్లి యువ నేత సోమి ఉదయ్ , నగర ఉపాధ్యక్షుడు చింతా రాజు , కార్యదర్శులు బండారు రవీంద్ర , బుడంపాడు కోటీ , భాషా , గోపి , కొత్తకోట ప్రసాద్ , మిద్దె నాగరాజు, డివిజన్ అధ్యక్షులు మాదాస్ శేఖర్ , జడసురేష్ , గడ్డంరోశయ్య , ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు చేయూత

● 3లక్షల 30వేల రూపాయల విలువైన ఎల్ ఓ సి ని అందజేసిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు



**విజయవాడ,కలంకౌంటర్ :** స్థానిక భవాని పురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 50వ డివిజన్ చెందిన వనమా కృష్ణ రవితేజ తన వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయ నిధి నుండి 3 లక్షల 30వేల రూపాయల విలువైన ఎల్ ఓ సి ని సోమవారం వెలంపల్లి అందచేశారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ప్రకాశం డిప్లమో బాలికల జయభేరి



**కందుకూరు,కలంకౌంటర్ :** పాలిటెక్నిక్ (డిప్లమో) విద్యార్థినులు సైతం జిల్లా స్థాయిలో జరిగిన క్రీడల పోటీలలో సత్తా సాటి రాష్ట్ర జిల్లా విజేతలుగా నిలిచారని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఒంగోలు సమీపంలోని ఈతముక్కల ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కాలేజీలో రెండు రోజులు పాటు జరిగిన జిల్లా స్థాయి ఆటల పోటీలలో, అథ్లెటిక్స్ లో కొన్ని విజయాలు సాధించారన్నారు. 400 మీటర్ల రిలే పరుగు పందెంలో ఎన్.కుమారి బృందం ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించా రు. లాంగ్ (బ్రాడ్) జంప్ లో, 100 మీటర్ల పరుగు పందెంలో కూడా కుమారి ద్వితీయ స్థానం సాధించారు. ఫస్ట్ ఇయర్ డిప్లమో విద్యార్థిని పి. ఎల్.శృతి 400 మీటర్ల రన్నింగ్ రేస్ మూడో స్థానంలో నిలిచారు. బాడ్మింటన్ డబల్స్ లో ఎం.మానస, కే.మంజు వాణి ద్వితీయ బహుమతిని అందుకున్నారని పర్యవేక్షకులు ఎస్.ఎం.మీరావలి, పి డి సుబ్రహ్మణ్యంలు తెలిపారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్



**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ రాజేంద్రనగర్ లోని జీవి పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్లో గ్రాండ్ ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్యే కొడాలి నాని, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్ క్రైస్తవ సంఘాల పెద్దలు పాల్గొన్నారు. తొలుత రెవరెండ్ పండు మద్దాల క్రిస్మస్ సందేశాన్ని తెలియజేశారు. అనంతరం జరిగిన క్యాండిల్ సర్వీస్ పాల్గొన్న ఎమ్మెల్యే నాని, ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ జీసస్ కీర్తనలు పాడుతూ, క్రిస్మస్ ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే నాని , వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవ సంఘ పెద్దలు, వైసిపి నేతలకు వినిపించారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి మత విశ్వాసాలకు అనుగుణంగా, వారి సంప్రదాయ వేడుకల్లో సీఎం వైసీపీ ప్రభుత్వం భాగస్వామ్యం అవుతుందని ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ పేర్కొన్నారు. దేవదేవుడైన యేసు ప్రభు పుట్టినరోజు వేడుకలు ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కొడాలి నాని ఆకాంక్షించారు. లోక రక్షకుడైన ఏసుక్రీస్తు బలిదానం, మానవాళి మనుగడకు ఆయన చూపిన మార్గాలు భావితరాలకు తెలియాలనే క్రిస్మస్ వేడుకలకు 15 రోజులు ముందు నుండే సెమీ క్రిస్మస్ వేడుకలు జరుగుతాయని ఎమ్మెల్యే నాని అన్నారు. దేశంలోని కోట్లాదిమంది ప్రజలకు మేలు చేస్తున్న ఆరోగ్యశ్రీ ను, స్వర్గీయ వైయస్సార్ ద్వారా ఏసుక్రీస్తు మనవాలికు అందించినట్లు తాను భావిస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో హెలెన్ ఫౌండేషన్ అధ్యక్షులు చోరగుడి ఇజ్రాయేల్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, ఐడీసీఆర్ అధ్యక్షుడు పివి ప్రసాదరావు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, క్రైస్తవ సంఘాల పెద్దలు, దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ టికెట్ కోసం మాజీ సర్పంచ్ ప్రయత్నాలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ ఎం ఎల్ ఏ టికెట్ కోసం మాజీ సర్పంచ్ నడుకుదిటి వెంకటేశ్వరావు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటి వంకు వైసీపీ లో వున్నారు. పార్టీ తో లేదా పేర్ని నానితో ఏమైనా విభేదాలు వచ్చాయా? కారణం ఏమైనా హస్తం గూటికి వెళ్లేందుకు ఫిక్స్ అయ్యారు. గ్రామ అభివృద్ధి కి, మత్స్యకారుల సంక్షేమం కోసం తాను సేవ చేసానని, గెలుపు సంగతి ఎలా వున్నా బరిలో ఉండాలని, పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది.

## మత్స్యకారుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కందుకూరు, కలంకౌంటర్ :** పట్టణంలోని ముత్తరాశిపాలెం కు చెందిన మత్స్యకార సంఘం సీనియర్ సభ్యుడు చింతరబోయిన మాల్యాద్రి అనారోగ్యం కారణంగా ఆదివారం రాత్రి తన నివాసంలో మృతి చెందారు. మాల్యాద్రి పార్థీవ దేహానికి సోమవారం ఉదయం మత్స్యకార సంఘం సభ్యులు నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేశారు. కందుకూరు మత్స్యకార సంఘం తరపున మట్టి ఖర్చులకు గాను 10'000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేసారు. సంఘంలోని సీనియర్ సభ్యుడైన మాల్యాద్రి ఆకస్మిక మృతి చాలా బాధాకరమని మత్స్యకార సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు తెలిపారు. కందుకూరు మత్స్యకార సంఘానికి ఆయన మృతి తీరని లోటని మాల్యాద్రి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. అనుకోని సంఘటనలతో కందుకూరు పట్టణంలో ఉంటున్న మత్స్యకారులు మృతి చెందిన యెడల ఆయా కుటుంబాలకు సంఘం ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం నాయకులు, సభ్యులు రుద్రబోయిన నరశింగరావు, మోసంగి కోటేశ్వరరావు, పంది పోతురాజు, కొండెబోయిన శ్రీనివాసులు, రుద్రబోయిన రాజు, చింతరబోయి నాగమల్లి, మోసంగి ప్రసాద్, పంది మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.


## వెల్లంపల్లిపై జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ ఫైర్



**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు నగర జనసేన పార్టీ ఆఫీసులో జరిగిన విలేఖరుల సమావేశంలో నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ఇరుపార్టీల భవిష్యత్తు కార్యాచరణ గురించి పవన్ కళ్యాణ్, చంద్రబాబు భేటీ గురించి అవాకులు చవాకులు మాట్లాడుతున్న వెల్లంపల్లి శ్రీనివాస్ తన గత చరిత్ర చూసుకొని మాట్లాడితే బాగుంటుందని నేరేళ్ళ సురేష్ అన్నారు. ఇక రాబోయే ఎన్నికల్లో సీటు గల్లంతవుతోంది కాబట్టి మీ పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి ప్రాపకం కోసం దిగజారి నోటికొచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని నేరేళ్ళసురేష్ హెచ్చరించారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ నీకు రాజకీయ బిక్ష పెట్టిన విషయం మరిచి పోయావు. 2014ఎన్నికల సమయంలో పవన్ కళ్యాణ్ తో ఫోటో కోసం హెలిప్యాడ్ వద్ద పడిగాపులు కాస్తూ ఉన్న విషయం మరిచిపోయి నీస్థాయికి మించి పవన్ కళ్యాణ్ ని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని నేరేళ్ళ సురేష్ విమర్శించారు.నీవు ఎంఎల్ఏ అయిన తర్వాత నిన్ను ఎన్నుకున్న నియోజకవర్గంలోని ప్రజలకు ఎటువంటి మేలు చేయలేకపోయారు కనీసం నీ సొంత సామాజిక వర్గానికి చెందిన ఆర్యవైశ్యులుకు కూడా తీరని అన్యాయం చేసావని దుయ్యబట్టారు. ఇలాగే మాట్లాడితే రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కకుండా నీకు తగిన బుద్ధి చెబుతారని నేరేళ్ళ సురేష్ అన్నారు.ఆర్య వైశ్యులు సమాజంలో తగిన గుర్తింపు తెచ్చుకున్నారు అలాంటి జాతిలో పుట్టి నీ వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసం వైసిపి పార్టీకి తాకట్టుపెట్టి జాతికి తీరని అన్యాయం చేశారని నేరేళ్ళ సురేష్ అన్నారు. ఇకపై పవన్ కళ్యాణ్ గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే నియోజకవర్గంలో కూడా తిరగకుండా జనసైనికులు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## బహుముఖ ప్రతిభతోనే పోటీ ప్రపంచంలో రాణింపు

● సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి ● 26వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



**విజయవాడ,కలంకౌంటర్ :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో బహుముఖ ప్రతిభను కనబరిచినప్పుడే ఆశించిన లక్ష్యాలను సాధించగలుగుతామని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా క్రీడావిభాగంలో సైతం విద్యార్థులు తమదైన ప్రతిభను చూపాలన్నారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం 26వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను కమీషనర్ ప్రారంభించారు. అతిథ్య జట్టు నుండి క్రీడా జ్యోతిని స్వీకరించిన నాగరాణి, శాంతి కపోతాలను ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో క్రీడా సౌకర్యాల పెంపుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్రీడలతో విద్యార్థులు మానసిక వత్తిడిని అధికమించి మరింతగా విద్యపై దృష్టి నిలపగలుగుతారని చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలలో కృష్ణా రీజియన్ కు చెందిన 19 పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన 508 మంది క్రీడాకారులు తమ సత్తా చాటేందుకు పోటీ పడుతున్నారు. మొత్తం 18 రకాల క్రీడాంశాలలో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్య, శిక్షణా మండలి కార్యదర్శి కెవి రమణ బాబు, పంయుక్త కార్యదర్శి జానకిరామయ్య, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జెఎస్ఎన్ మూర్తి, ఉప సంచాలకులు కె విజయభాస్కర్, ఎంవివి రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయసారధి తదితరులు పాల్గొన్నారు.





స్పందన కార్యక్రమం లో అర్జీలు స్వీకరించిన ఎస్పీ వకుల్ జిందాల్

-బాపట్ల,కలంకౌంటర్ :

# దేవాదాయ శాఖ మంత్రి కి వినతి పత్రం అందించిన రజకులు



**మోపిదేవి,కలంకౌంటర్ :** జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లు తున్న మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి పల్లకి సేవకులుగా కొనసాగుతున్న రజకులకు ఆదాయం పెంచాలని, అలాగే స్వామి వారి నిత్య కళ్యాణం (ప్రతిరోజు జరిగే) లో కోలా వెయ్యటానికి రజకులకు అవకాశం కల్పించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు మోపిదేవి ఆలయంలో పనిచేసే (స్వామివారి పల్లకి సేవకులు) రజకులు వినతిపత్రం అందించారు. సోమవారం సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినం పురస్కరించుకుని మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు ఆలయంలో పనిచేసే రజకులు వినతిపత్రం అందించి తమ గోడు వినిపించారు.. మోపిదేవి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి సత్యనారాయణకు వినతిపత్రం అందించి వారు మాట్లాడుతూ మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానముకు అనువంశికంగా పూర్వకాలం నుండి చల్లపల్లి రాజా జమిందార్ దగ్గర నుండి పనిచేస్తున్నామని, తమ తాతల దగ్గర నుండి స్వామివారి సేవలో పనిచేస్తున్నామని తెలిపారు. స్వామివారి సేవలో తరిస్తున్నామని కానీ తమకు వచ్చి ఆదాయం చాలీచాలని ఆదాయముతో జీవిస్తున్నామని, అధికారులు స్పందించి తమకు ఇచ్చే ఆదాయాన్ని పెంచాలని కోరారు. అలాగే స్వామి వారి మిర్చి కళ్యాణం కు ప్రతిరోజు ' కోలా ' వేయటానికి స్వామివారి సేవలో తరించే తమకు అవకాశం కల్పించాలని ఆలయంలో పనిచేసే రజకులు కోరారు. మంత్రికి వినతి పత్రం ఇచ్చిన వారిలో మోపిదేవి మురళి, మోపిదేవి సాంబశివరావు, మోపిదేవి శ్రీనివాసరావు, మోపిదేవి ప్రభాకర్, పోతర్లంక కుమార్ స్వామి, మోపిదేవి సోమయ్య, శ్రీనివాసరావు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తును పొదుపుగా వాడండి - ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

● కందుకూరులో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు



**కందుకూరు,కలంకౌంటర్ :** విద్యుత్తును పొదుపుగా వాడండి అని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా కందుకూరు కరెంట్ ఆఫీస్ సెంటర్లో సోమవారం ఎపి సిపిడిసిఎల్ చైర్మన్ జె పద్మ జనార్ధన రెడ్డి, ఒంగోలు ఎస్ ఈ కె వి హెచ్. సత్యనారాయణ ఆదేశాల మేరకు కందుకూరు విద్యుత్ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి మాట్లాడుతూ మనకున్న విద్యుత్తును దుబారా ఖర్చు చేయకుండా జాగ్రత్తగా పొదుపుగా వినియోగించుకోవాలని, విద్యుత్ అవశ్యకత ఎంతైనా ఉందని, ఒక యూనిట్ విద్యుత్ పొదుపు 100 యూనిట్ల పునరుత్పత్తితో సమానమని అన్నారు.అవసరం లేకుండా విద్యుత్తును ఉపయోగించకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యుగంధర్, విజయబాబు,అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ వెంకటరామయ్య, అసిస్టెంట్ ఇంజనీర్లు, టౌన్ ఏ ఈ నరసింహం, కందుకూరు డివిజనల్ సిబ్బంది అకౌంట్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బుర్రా తో కలిసి ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పరిశీలించిన దేవకి



కనిగిరి వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ గా సాల్మన్ రాజును నియమించారు. ఈనెల 20వ తారీకున సాల్మన్ రాజు ప్రమాణ స్వీకారం పెద్ద ఎత్తున చేయాలని కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బుర్రా తో కలిసి రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు దగ్గర ఉన్న ప్రమాణ స్వీకార స్థలంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైయస్సార్సీపీ శ్రేణులు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని ఎమ్మెల్యే తలపెట్టినందువల్ల నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని దేవకి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, రంగనాయకుల రెడ్డి, ఎంపీపీ దొంతులూరి ప్రకాశం, డాక్టర్ మురళీకృష్ణ, పిచ్చిరెడ్డితదితరులు పాల్గొన్నారు.

**-రవికుమార్,9346935672**

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీ జనార్ధన స్వామి నూతన కళ్యాణ మండపం నందు శ్రీదేవి భూదేవి సహిత శ్రీ జనార్ధన స్వామి ఆలయ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం ద్వితీయ పుత్రుడు చిరంజీవి భరత్ చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి విజయదుర్గ దంపతుల రిసెప్షన్ కార్యక్రమంలో శాసనసభ్యులు మహీధర్ రెడ్డి పాల్గొని, శుభాకాంక్షలు తెలిపి, నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సూరం వేణుగోపాల్ రెడ్డి, కొడాలి కోటేశ్వరరావు, కొండూరి వసంతరావు, సంభాని భాష, డాక్టర్ బి.వి రమణ, మహబూబ్ బాషా, చింతలపూడి మోహన్ రావు, న్యాయవాది ముప్పవరపు కిషోర్, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ మొబైల్ షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొన్న దేవకి



పట్టణంలోని ఓబి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ విజయ మొబైల్ షోరూం ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లుపాల్గొన్నారు. మొబైల్ షోరూం శ్రీ ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ సభ్యులు శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ తో కలిసి దేవకి వెంకటేశ్వర్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొబైల్ షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఖాతాదారులకు మంచి సేవలు అందించి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని దేవకి ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే బుర్రాను, దేవకిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, రంగనాయకులు రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**-రవికుమార్,9346935672**

# బారికేడ్లు తొలగించిన జనసేన, టీడీపీ

● మళ్ళీ పెట్టిన పోలీసులు ● ఆందోళన కారులు అరెస్టు







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం లో వల్లూరి రాజా గారి సెంటర్ లో ప్రజల కు ఇబ్బంది గా వున్న బారికేడ్లు తొలగించాలని వ్యాపారులు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేసినా స్పందన లేదు.సోమవారం జనసేన, టీడీపీ నాయకులు బారికేడ్లు తొలగించారు. పోలీసులు వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేశారు. రెండో సారి జనసేన కార్యకర్తలు బారికేడ్లు తొలగించే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి తవిసిపూడి లో పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ కు తరలించారు. ఈ క్రమంలో జనసేన నాయకుడు బండి రామకృష్ణ స్వల్ప అస్వస్థత కు గురైయ్యారు. నగరంలో వల్లూరి రాజా గారి సెంటర్ లో బారికేడ్లు అంశం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. ప్రమాదాలు నివారణకు బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.





## వైసీపీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం లో అన్నా కృష్ణ చైతన్య

-గిద్దలూరు,కలంకౌంటర్ :

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అంగీకరించబోం

● తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్





**విశాఖపట్నం,కలంకౌంటర్ :** ఎట్టి పరిస్థితుల్లోనూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అంగీకరించబోమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోమవారం నారా లోకేష్‌ను విశాఖ ఉక్కు నిర్వాసితులు కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ భారతదేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం విశాఖ ఉక్కు. విశాఖ ఉక్కు ఇప్పటి వరకు రూ.40 వేల కోట్లను వివిధ పన్నుల రూపంలో కేంద్ర, రాష్ట్రాలకు చెల్లించిందని నారా లోకేష్ తెలిపారు. ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడివడి ఉన్న ఇలాంటి ప్రతిష్టాత్మకమైన సంస్థను ప్రైవేటీకరణ చేస్తుంటే కేసులకు భయపడి జగన్మోహన్‌రెడ్డి నోరు మెదపడం లేదు. కొందరు బడా పారిశ్రామికవేత్తలతో కుమ్మక్కయితే ఖాళీగా ఉన్న సుమారు 8వేల ఎకరాల భూములను అడ్డగోలుగా దోచుకునేందుకు జగన్ వ్యూహరచన చేశాడు. 5కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి జగన్‌రెడ్డి కమీషన్ల కోసం, ప్లాంట్‌లో వాటాల కోసం ఆరాటపడడం అత్యంత దుర్మార్గం. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై పార్లమెంటులో మా గళాన్ని వినిపిస్తాం. నిర్వాసితులకు అన్యాయం జరగకుండా అవసరమైన చర్యలు చేపడతాం.విశాఖ ఉక్కు మనుగడకు అవసరమైన క్యాప్టివ్ మైన్స్, కాస్ట్ కటింగ్ వంటి అంశాలపై దృష్టిసారించి, రాష్ట్రప్రభుత్వం తరపున అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని నారా లోకేష్ తెలిపారు. జగన్ పాలనలో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతింది : జగన్మోహన్‌రెడ్డి విధ్వంసక పాలనలో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతిందని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. సోమవారం నాడు నారా లోకేష్‌ను కళాసీ సంఘ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ "కరోనా సమయంలో పనుల్లేక వందలాది మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు చెందిన 3వేల కోట్ల రూపాయల నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారిమళ్లించింది. టీడీపీ పాలనలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అనేక పథకాలు అందించాం. జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఈ పథకాలన్నీ రద్దు చేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం. ఈఎస్ఐ, పీఎఫ్, గుర్తింపు కార్డులు, బీమా పథకాల అమలుకు చర్యలు చేపడతామని నారా లోకేష్ తెలిపారు.

**లోకేష్‌ను కలిసిన జీవీఎంసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు :** కాగా నారా లోకేష్‌ను జీవీఎంసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కలిశారు. గాజువాకలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో లోకేష్‌కి విద్యార్థులు స్వాగతం పలికారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

● ఇంటూరి నాగేశ్వరరావు చేతులమీదుగా 220 మంది పాస్టర్లకు బట్టలు పంపిణీ ● హాజరైన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నూకసాని బాలాజీ, గూడూరి ఎరిక్షన్ బాబు.



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ప్రకాశంజిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తరలివచ్చిన 220 మంది పాస్టర్లకు, ఇంటూరి నాగేశ్వరరావు గారు బట్టలు పంపిణీ చేశారు. అంతకుముందు నేతలందరూ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కేక్ కట్ చేశారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తెలుగుదేశం పార్టీ తరపున ఇంటూరి నాగేశ్వరరావు గెలవాలంటూ పాస్టర్లు దైవప్రార్థన చేసి దీవించారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభువు ఏసుక్రీస్తు బోధించినట్లుగా ప్రతి ఒక్కరూ శాంతి, ప్రేమ, దయాగుణం కలిగి ఉండాలని, తమకు తోచినంతలో ఎదుటివారికి సాయపడాలని అన్నారు. యేసయ్య చూపిన బాటలో నడవాలన్నారు. నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెవరెండ్ దేవ ప్రసన్న, టౌన్ చర్చ్ పాస్టర్ గడ్డం జాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కు ఘన స్వాగతం




**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకున్న . ఆం.ప్ర రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ భారతి,టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత, ఆర్డీఓ తిరుపతి నిషాంత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు.

# వైసీపీ లో చేరిన యడ్లపల్లి రామ్ సుధీర్




**తాడేపల్లి,కలంకౌంటర్ :** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కృష్ణా జిల్లా పెడన జనసేన నేత యడ్లపల్లి రామ్ సుధీర్ రామ్‌సుధీర్ తో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన జనసేన స్థానిక నాయకులు యడ్లపల్లి లోకేష్, పొలగాని లక్ష్మీనారాయణ, మద్దాల పవన్, తోట జగదీష్, ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జోగి రమేష్. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఖాళీ అవుతున్న జనసేన పార్టీ.నూతనోత్సాహంలో వైఎస్సార్ సీపీ

# దిగ్విజయంగా ముగిసిన యువగళం




**గాజువాక,కలంకౌంటర్ :** గాజువాక శివాజీనగర్ వద్ద యువగళం ఆవిష్కృతమైన ముగింపు ఘట్టం, కార్యకర్తల జయజయధ్వానాల నడుమ యువనేత లోకేష్ పైలాన్ ను ఆవిష్కరించారు. హాజరైన తల్లి నారా భువనేశ్వరి, నందమూరి వసుంధరాదేవి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చె న్నాయుడు, మాజీ అధ్యక్షుడు కిమిడి కళావెంకట్రావు, ఉభయగోదావరి జిల్లాల సమన్వయ కర్త ప్రత్తిపాటి పుల్లారావు, భరత్, మాజీమంత్రులు కొల్లు రవీంద్ర, అమర్ నాథ్ రెడ్డి, టిడి జనార్దన్, వంగలపూడి అనిత, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీ రాంజనేయస్వామి, ఏలూరి సాంబశివరావు, మాజీ మంత్రి కోండ్రు మురళి, గాజువాక ఇన్ చార్జి పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాబు, జ్యోతుల నవీన్, తదితరులు హాజరయ్యారు. కార్యకర్తల నినాదాలు, బాణాసంచా మోతలతో పైలాన్ ఆవిష్కరణ ప్రాంతం దద్దరిల్లింది. జై తెలుగుదేశం, జయహో లోకేష్ నినాదాలతో పైలాన్ శివాజీనగర్ పైలాన్ ఆవిష్కరణ ప్రదేశం దద్దరిల్లింది. యువనేతపై అభిమానులు పూలవర్షం కురిపించారు.

# మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి







**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా మోపిదేవి గ్రామంలో స్వయంభు గా వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు స్వామి వారి షష్టి సందర్భంగా దర్శించు కున్నారు.ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా తొలిత స్వామి వారి నాగపుట్టలో పాలు పోసి మూలవిరాట్ అయిన సుబ్రహ్మణ్యే శ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. మంత్రితో పాటు స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు,కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక రాము పాల్గొన్నారు. తదనంతరం ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులకు స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, బుద్దు సతీష్ శర్మ, ఆలయ సూపర్డెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ గణపాటి విశ్వనాథ సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, ఆలయ అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కు ఘన సన్మానం




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ సోమవారం మచిలీపట్నం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు జీ వి గున్నయ్య శెట్టి ని అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మహాసభ అభివృద్ధి విషయం ఇరువురు చర్చించుకున్నారు. గున్నయ్య శెట్టి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు కి సన్మానం చేశారు.అనంతరం కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ నివాసంలో ఆత్మీయ భేటీ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు చెక్కా చెన్న కేశవరావు,అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యశ్వరరావు, ఆర్యవైశ్య సమాజం ప్రధాన కార్యదర్శి గుడివాడ మెహెర్ ప్రసాద్, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీ కృష్ణ, కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సన్నిధి సాయి, యండూరి సురేష్,చెక్కా అనిల్ కుమార్, జల్లూరి గోపీ, వేముల శ్రీనివాస్, అన్నం బాబురావు,వేముల కృష్ణ, వెచ్చా గుప్తా, అకౌంటెంట్ శ్రీనివాస్,కారుమూరి రాజేంద్రప్రసాద్, జయవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







## జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో పేర్ని కిట్టు

–మచిలీపట్నం,కలంకౌంటర్ :






Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com